

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,16 జులై 2025 | 8 పేజీలు


# పొద్దున్నే సిట్టింగ్..!






## ఉదయం ఆరు గంటలకే వైన్స్‌లో మందుబాబులు

- యదేచ్ఛగా నిర్వహిస్తున్న రామ వైన్స్ నిర్వాహకులు
- పెద్ద పెద్ద షెడ్లలో సిట్టింగులు..కూర్చొనేందుకు బల్లలు, కుర్చీల ఏర్పాటు..
- నిబంధనలకు నీళ్ళు..అనధికార అనుమతులు
- యధేచ్ఛగా లూజు విక్రయాలు..!
- రాత్రింబవళ్ళు విక్రయిస్తున్నారంటున్న మహిళలు...స్థానికులు
- పొద్దున్న, అర్ధరాత్రి వేళల్లో క్వాటర్ మద్యంపై రూ.50 అదనంగా అమ్మకాలు
- కాకినాడ నార్త్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో లంచాల బాగోతం..!

కాకినాడ స్మార్ట్ సిటీ పరిధిలో ఎనీట్కెం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నగరంలోని కొన్ని వైన్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా రాత్రింబవళ్ళు మద్యం విక్రయిస్తూ, మందుబాబులను మత్తులో... నార్త్ ఎక్సైజ్ స్టేషన్ కీలక అధికారికి లంచాల కిక్కులో ముంచుతూ నకిలీ మద్యంతో చెలరేగిపోతూ రూ లక్షల్లో జేబులు నింపుకుంటున్నారనే సమాచారం. కాకినాడ గుడారిగుంట మూడు గుళ్ళ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన రామ వైన్స్ ప్రభుత్వ రూల్స్‌కు వ్యతిరేకంగా 24 గంటలూ వైన్స్ నిర్వహిస్తున్నారంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే...మరోవైపు మందుబాబుల న్యూసెన్స్‌తో చాలా ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. పెద్ద రోడ్డుపైనే వాహనాలు ఆపేసి... ఆ రోడ్డుపైనే మద్యం సేవిస్తూ మందుబాబులు రెచ్చిపోతున్నారట. ఎవరైనా ప్రశ్నిస్తే అనధికారికంగా తమకు నార్త్ ఎక్సైజ్ స్టేషన్ కీలక అధికారి అనుమతులిచ్చారని చెబుతూ...తెల్లవార్లూ వ్యాపారం సాగిస్తున్నారు.



నిబంధనలకు వ్యతిరేకంగా పెద్ద పెద్ద షెడ్లు నిర్మించి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేసి సిట్టింగ్ ఇస్తూ మరీ లూజ్ మద్యం వ్యాపారం సాగించడం,నార్త్ ఎక్సైజ్ అదికారులు కనీసం పట్టించుకోక పోవడంపై విచారణ చేస్తే...నెలనెల సదరు కీలక ఎక్సైజ్ అధికారికి కొన్ని మద్యం షాపు ల యజమానులు ఒక్కో షాపు నుంచి రూ అరవై వేలు పైగా మామూళ్ళు అందిస్తున్నారని తెలుస్తోంది. అందుకే నకిలీ మద్యం అమ్మకాలు కూడా యధేచ్ఛగా జరిగిపోతున్నాయన్న అనుమానాలకు తావిస్తోంది. మద్యం షాపుల్లో పొద్దున్నే సిట్టింగ్‌లపై బరితెగించి నిబంధనలు కాలరాస్తున్న కొందరు మద్యం షాపుల యజమానులపై ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..



# సాగునీరు సకాలంలో అందించే దిశగా కృషి చేయాలి

- జల వనరులు, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పూర్తి భాగస్వామ్యం వహించాలి
- కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఆయకట్టులో స్థిరీకరించ బడిన ప్రతి ఎకరాకు సాగు నీరు సకాలంలో అందించే దిశగా జలవనరులు, వ్యవ సాయ, రెవెన్యూ అధికారు లు పూర్తి భాగస్వామ్యం వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ, వ్యవసాయ జలవనరులశాఖ అధికారుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి సరఫరా స్థితిగతులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగునీరు సకాలంలో కాలువ చిట్టచివరి ఆయకట్టు భూములకు చేరడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై అధికారులు వెంటనే స్పందించి తగు పరిష్కార మార్గాలు సూచించాలని ఆదేశించారు.పంటకాలువలకు పూర్తిస్థాయిలో

- తరువాయి 2లో..



# అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతిపేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వధ్యేయమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 8,43 డివిజన్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సంవత్సర

- తరువాయి 2లో..

# నిడదవోలు ఆర్వోబి పనులను పరిశీలించిన కలెక్టర్

- దారవరం రైతుల వినతి నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన -కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యంలో పంట పొలాలు ముంపుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఎక్సపెర్ట్ కమిటి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రైతులకి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రతిపాదించిన అంశాలపై నివేదిక అందచేయాల న్నారు. మంగళవారం నిడదవోలు ఆర్వోబి పనులను క్షేత్ర స్థాయిలో రెవిన్యూ,ఆరఅండ్‌బి,ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టరు పరిశీలిం చారు.ఈసందర్భంగా కలెక్టర్ పిప్రశాంతి

- తరువాయి 2లో..

# పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే పి-4 లక్ష్యం





– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే పి–4 అధిక లక్ష్యమనీ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్థిక గణాంక శాఖ అధికారులు డిఆర్డిఏ, డ్వామా, జిఎస్‌డబ్ల్యు ఎస్ సిబ్బంది, విజన్ డాక్యుమెంట్ యూనిట్ సిబ్బందితో పి ఫోర్ పథకం అమలు తీరుపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సంప్రదింపుదారులు అవగాహన సమావేశాన్ని పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా నిర్వహిం చారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారిని ఆర్థిక సామాజిక రంగాల్లో తీసుకొచ్చే విధంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. పేదలను ధనికులను భాగస్వామ్యం చేసేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పి 4 (ప్రభుత్వ, ప్రయివేటు, ప్రజల భాగస్వామ్యం) లక్ష్యంమేరకు గ్రామాలలో బాగా వెనుకబడిన వారిని గుర్తించివారి అభ్యున్నతికి అభివృద్ధి చెందినవారి ద్వారా సహకారం అందించి లబ్ది చేకూరే పనులు చేపట్టడంలో ప్రతి అధికారి బాధ్యతా యుతంగా జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. పేదరిక నిర్మూలనకు రెండు ప్రాథమిక మార్గాలని ఒకటి కుటుంబాన్ని దత్తత తీసుకోవడం రెండోది అవసరానికి నిధులు సమకూర్చడం అన్నారు. ఒక కుటుంబాన్ని దీర్ఘకాలిక మార్గదర్శకత్వం ఆర్థిక సహాయం అందించి స్వయం సమృద్ధి వైపు నడిపించి విద్య ఉపాధి ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గ నిర్దేశం చేయాలన్నారు. దీర్ఘకాలిక నిబద్ధత లేకుండా వ్యక్తిగత కుటుంబ గ్రామస్థాయిలో ఒక నిర్దిష్ట అవసరాన్ని తీర్చడానికి ఒకేసారి ఆర్థిక సహాయం అందించాలన్నారు. పేదరికం లేని సమాజాన్ని సృష్టించడానికే ఈ పథక రూపకల్పన జరిగిందన్నారు. 20 శాతం అట్టడుగు కుటుంబాల వివరాలు తీసుకొని సమాజంలో పది శాతం ఉన్నత స్థాయిలో ఉన్న వారి సహకారంతో వారి ఉన్నతికి చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. రెవిన్యూ జనరేషన్కు దోహదపడు తుందన్నారు. సర్వేలో సిబ్బంది పొందుపర్చే అంశాలు ప్రస్తుత జీవనశైలిలో భాగమేనని, స్మార్ట్ ఫోన్లు, బైకులు ఇలాంటి ప్రశ్నలు ఉండడంతో సంక్షేమ పథకాల్లో కోతపడుతుందని ఆందోళన ప్రజల్లో నెలకొందని, ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు యధావిధిగా కొనసాగుతాయని, పి4 లబ్ధిదారులకు దాతలు ఇచ్చే చేయూత అదనమన్నారు. జీరో పేదరికాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆగస్టు 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులకు దత్తత నివ్వాలని లక్ష్యంగా నిర్దేశం చిందన్నారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా 64 వేల బంగారు కుటుంబాలు గుర్తించడం జరిగిందని వీరిని మార్గదర్శులకు దత్తత ఇచ్చేందుకు అధికారులు సమన్వయంతో కృషి సల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ మురళీకృష్ణ, ఎల్డీఎం కేశవ వర్మ, డ్వామా పిడి మధుసూదన్ రావు, డిఆర్డిఏ పిడి గాంధీ, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, ఏపిడిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 3, గిరిజన చట్టాలపై నేడు అభిప్రాయ సేకరణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై గిరిజన సంఘాల నాయకులు, ఎన్జీవోలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, న్యాయవాదులతో ఈనెల 16వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ యస్.భార్గవి ఈనెల 16వ తేదీన సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని. గిరిజన సమస్యలపై బుధవారం ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట 30 వరకు గిరిజనుల అభిప్రాయలు సేకరించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ సమావేశానికి గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, న్యాయవాదులు, ఎన్జీవోలు, పాల్గొని జీవో నెంబర్ 3 గురించి, అదేవిధంగా గిరిజన చట్టాల అమలు గురించి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ దృష్టికి మీ అభిప్రాయాలు చెప్పవచ్చని ఆయన అన్నారు.

ఈ అవకాశాన్ని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంఘం నాయకులు, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు, న్యాయవాదులు, ఎన్జీవో ప్రతినిధులు సద్వినియోగపర్చుకోవాలని ప్రాజెక్ట్ అధికారి సింహాచలం విజ్ఞప్తి చేసారు.

# మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

– జీజీహెచ్‌లో సీఎస్ఆర్ నిధులు రూ.78.77 లక్షల విలువైన యంత్ర పరికరాలు,ఆధునికరించిన పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే చర్యల్లో భాగంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచే లక్ష్యంతో కాకినాడలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు ఓఎన్జీసీ, యూనివర్సిటీ ఆఫ్ బయో ఫ్యూయల్స్ ప్రై.లి, జెమిని ఈడిబల్ ఆయల్ పరిశ్రమలకు సంబంధించి సీఎస్ఆర్ నిధులు రూ 78.77 లక్షల విలువైన యంత్ర పరికరాలు, ఆధునికరి ంచిన పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. తొలుత జీజీహెచ్ ట్రామాకేర్ బ్లాక్ లో న్యూరాలజీ, పలమనాలజీ, అనస్తీస్య, కార్డియాక్ విభాగాలకు సంబంధించిన యంత్ర పరికరాలను, న్యూరో ఓపీ షెడ్‌ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కె.పద్మశ్రీ, జీజీహెచ్ వైద్య అధికారులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆర్థోపెడిక్ ఓపి బ్లాక్ వద్ద ప్రివెంటివ్ అంకాలజీ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం ఆధునికరించిన బ్లడ్ శాంపిల్ కలెక్షన్ ఓపీ షెడ్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఏపీఎండీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.ఎ. విష్ణువర్ధన్, డా. శ్రీనివాసన్, ఓఎన్జీసీ జీఎంహెచ్ఆర్ కె.సునీల్ కుమార్, సీపీవో పీ త్రినాథ్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న పలు ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

– నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

– మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో వారం వారం జాబ్ మేళాలో భాగంగా ఈనెల 19న ఉదయం 10 గంటలకు రామచంద్ర పురంలోని ఉపాధి భవన్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో ఐ ప్రాసెస్ ద్వారా ఐసిఐసిఐ లో అలాగే 18 నుండి 34 సంవత్సరాలు కలిగి ఏదైనా డిగ్రీ చేసిన అభ్యర్థులు బ్యాక్ ఎండ్ ప్రాసెస్ మరియు సేల్స్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల కోసం నెలకు రూ.17,000లు నుండి రూ.25,000లు జీతముతో ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడైనా ఉద్యోగమూ చేసే విధముగా ఐ ప్రాసెస్ ద్వారా ఐసిఐసిఐ లో, అలాగే టైం ప్రో ద్వారా ఆక్సిస్ బ్యాంకు 18 నుండి 27 సంవత్సరాలు కలిగి ఏదైనా డిగ్రీ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అభ్యర్థులకు సేల్స్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం రూ. 2.4 నుండి 2.8 ఎల్.పి.ఎ. జీతముతో ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా ఉద్యోగమూ చేసే విధముగా టైం ప్రో ద్వారా ఆక్సిస్ బ్యాంకుల్లో అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. ఆసక్తి కలిగి ఉత్సాహవంతులైన వారు రామచంద్రపురం లోని కెవిఆర్ ఆసుపత్రి వెనుక ఉన్న ఉపాధిభవన్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం : 99489 19949, 95154 81671 సెల్ నెంబర్లలో సంప్రదించగలరు.

# దాసుకు పార్టీలో సముచిత గౌరవం

– అన్నవితరణ, ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసు దాసుకు ఎప్పుడు సముచిత స్థానం తగిన గౌరవం ఉంటుందని ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దాసు జన్మదిన సంద ర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు హాజరై భారీ ఎత్తున శుభాకాంక్షలు చెప్పారు. స్థానిక రమణయ్యపేట రోడ్డులో టీడీపీ కాకి నాడ రూరల్ పార్టీ కార్యాలయం వద్ద దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందకరమని వారు వ్యక్తం చేశారు.

దాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మ కాయల చినరాజప్ప, టీడీపీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, నురుకుర్తి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, దేవి వెంకన్న, మల్లిపూడి వీరు బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, రంబాల వెంకటేశ్వరరావు, గట్టి సత్యనారాయణ తదితరులు హాజరై దాసుకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సన్మానించారు. సుదూర ప్రాంతాల నుంచి హాజరై జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం పట్ల వారికి దాసు ధన్యవాదాలు ప్రకటించారు. తన జన్మదినం సందర్భంగా అన్న వితరణ, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఏసుదాసు ఆనంద వ్యక్తపరిచారు.

# ‘ప్లాన్డ్’గా దోచేస్తున్నారు..!

- అమలాపురం మున్సిపాల్టీలో నిర్మాణాలకు అడ్డగోలు అనుమతులు..
- ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో దోపిడీల పర్వం ..
- సచివాలయ ప్లానింగ్ కార్యదర్శుల చేతివాటం..?






**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి పథంలో నడుస్తోన్న అమలాపురం పట్టణంలో అంతేస్థాయిలో అడ్డగోలు నిర్మాణాలు జరుపుకుంటున్నాయి.. రికార్డుల్లో చూపించేది ఒకటి.. కానీ క్షేత్రస్థాయిలో జరిగిదే మరొకటి కాగా బహుళ అంతస్తుల భవన నిర్మణాల అనుమతుల విషయంలో మాత్రం అవినీతి తారాస్థాయిలో జరుగుతోంది..ఉన్న జాగాలో నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాల్సిన నిర్మాణదారులు అడ్డగోలు నిర్మాణాలతో నిభందనలు ఉల్లంఘిస్తున్నారు.

అయితే దీనిని కట్టడి చేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఇదే అదనుగా కాసులకు కక్కుర్తిపడిఅడ్డగోలు అనుమతులకు పచ్చజెండా ఊపుతున్నారు.దీంతో నిర్మాణదారులు అనుమతులు లేకున్నా ఇష్టా రాజ్యంగా అంతస్తులమీద అంతస్తులు నిర్మించిఅటుప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుండగా ఇటు నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదాలకు ఆజ్యం పోస్తున్నారు.

**భవన నిర్మాణాల్లో అడ్డగోలు అనుమతులు..**

అమలాపురం పురపాలక సంఘం పరిధిలో 14 సచివాలయాలు ఉండగా వీటి పరిధిలో ఇటీవల జరుగుతోన్న బహుళ అంతస్తుల భవన నిర్మాణాలను పరిశీలిస్తే అందులో చాలా భవనాలకు సరైన అనుమతులు లేని పరిస్థితి కనిపిస్తోంది.. జీ ప్లస్ టూ కు అనుమతులు తీసుకుని ఆపై అనుమతులు లేకుండా మరో రెండు మూడు అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం పట్టణంలో చాలా ప్రాంతాల్లో కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే పట్టణ పరిధిలోని ప్రధాన రోడ్డు మార్గాలను ఆనుకుని నిర్మిస్తున్న కమర్షియల్ భవనాల నిర్మాణాల్లో నిభందనలు పూర్తిగా గాలికొదిలి అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్నారు. ఉదాహరణకు ఒక కమర్షియల్ భవన నిర్మాణానికి సెట్‌బ్యాక్ వదలాల్సి ఉంది.. ఇది ఆ భవన విస్తీర్ణం బట్టి ఆధారపడి టౌన్‌ప్లానింగ్ అధికారులు ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది.. అయితే అమలాపురం పురపాలక పరిధిలో నిర్మిస్తున్న కమర్షియల్ భవనాలకు ఇటువంటి నిభందనలు ఏకోశానా కనిపించడం లేదు. కనీసం రోడ్డును ఆనుకుని పార్కింగ్ కోసం కనీస జాగా వదలకపోగా అక్కడ ఉన్న రోడ్డును సైతం ఆక్రమిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది..ఇదిలాఉంటే రెసిడెన్షియల్ నిర్మాణాలకు సంబంధించి కూడా అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి.. పట్టణ పరిధిలో ఇస్తున్న అనుమతులకు జరుగుతోన్న నిర్మాణాలకు ఎటువంటి పొంతన లేకపోగా మూమూళ్ల మత్తులో జోగుతోన్న అధికార యంత్రాంగానికి మాత్రంఇవేమీపట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

**అన్నీ తామై అడ్డగోలు దోపిడీ...**

అమలాపురం మున్సిపాల్టీలో టౌన్‌ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లోటౌన్ ప్లానింగ్ అధికారి (టీపీవో), ఇద్దరు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్లు (టీపీఎస్), నలుగురు టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్లు (టీపీబీవో) ప్రస్తుతం విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం టౌన్‌ప్లానింగ్ అధికారి మాత్రమే విధుల్లో ఉండడం ఈ అక్రమ నిర్మాణాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇదిలాఉంటే అధికారులు లేకపోవడం తోనే పట్టణ పరిధిలోని 14సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు అనుమతుల విషయంలో ఇష్టారాజ్యం నడుస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..వీరిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలోనే సచివాలయ ప్లానింగ్‌కార్యదర్శులను ఇటీవలే అమలాపురం ఎమ్మెల్యే పిలిచి క్లాస్‌పీకినట్లు సమాచారం. అయినప్పటికీ యథారాజా తథా ప్రజా అన్న చందంగా సచివాలయ ప్లానింగ్ కార్యదర్శుల చేతి వాటంలో ఏమాత్రం మార్పు కపిపించడం లేదంటున్నారు..

**కొత్త నిభందనలు సైతం గాలికొదిలి..** మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణాలకు ఏపీ ప్రభుత్వం కొత్త జీవో జారీచేసింది.. మున్సిపాలిటీ ఏ విధమైన ప్లాన్‌కు అనుమతులు ఇచ్చిందో అదేవిధంగా సైట్‌లో కూడా అదే ప్లాన్‌లో నిర్మాణం జరపాల్సి ఉంది.. అలా జరగకుంటే దానిని అప్రూవల్ ఇచ్చిన సదరు ఇంజనీర్, యజమానిపైన క్రిమినల్‌కేసులు నమోదుచేయడంతోపాటు నిభందనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను తొలగించే పరిస్థితి కూడా ఉంటుందని హెచ్చరించింది.. అయితే ఈ నిబంధనలు ఎక్కడా అమలవుతున్న పరిస్థితి కనిపించడంలేదు.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం..**

పట్టణ పరిధిలో కమర్షియల్ బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు సంబందించి నింభందలను వ్యతిరేకంగా చేపడితే చర్యలు తీసుకుంటున్నట్లు టీపీవో తెలిపారు.ఇప్పటికే పట్టణ పరిధిలో నిభందనలకు వ్యతిరేకంగా నిర్మించిన పలు భవన యజమానులకు నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## పెండ్యాల పంపింగ్ స్కీం కాలువ దుస్థితిని పరిశీలించిన అధికారులు

–ఉసులుమర్రు రైతులను ఆరా తీసిన పెరవలి తాసిల్దార్, ఎంపీడీవోలు

–సూర్య దినపత్రిక వార్తకు స్పందించిన అధికారులు

–సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే పెండ్యాల పంపింగ్ స్కీం కాలువ డ్రైనేజ్ వ్యర్ధాలతో చెత్తాచెదారంతో నిండి నిరుపయోగంగా మారిన విషయాన్ని" సూర్య దినపత్రిక" ప్రచురించడంతో పెరవలి మండల తాసిల్దార్ నిరంజన్, ఎంపీడీవో కేయుఆర్ పద్మజలు స్పందించి జూలై 14వ తేదీ సోమవారం సాయంత్రం ఉసులు మర్రు గ్రామానికి వచ్చి విజ్జేశ్వరం నుండి పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామం వరకు సాగునీరుని తీసుకొచ్చే పెండ్యాల పంపింగ్ స్కీం కాలువను శివారు గ్రామం ఉసులుమర్రులో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు పెండ్యాల పంపింగ్ స్కీం కాలువ చెత్తాచెదారాలతో నిండి తమ పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందటం లేదు అని అధికారులకు మొరపెట్టుకున్నారు. అధికారులు కూడా కాలువ దుస్థితిని పరిశీలించి కాలువ వ్యర్ధాలతో నిండటం వల్ల సాగునీరు సక్రమంగా రావడం లేదని రైతులకు సాగునీరు సక్రమంగా అందటం లేదనే విషయాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా పెరవలి తహసిల్దార్ నిరంజన్ మాట్లాడుతూ ఈ కాలువ ద్వారా పెరవలి మండల పరిధిలో కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలకు సంబంధించి 650 ఎకరాలకు సాగునీరు అందేదని అయితే ప్రస్తుతం కాలువ వ్యర్ధాలతో చెత్తాచెదారాలతో నిండటం వల్ల సాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని కావున వెంటనే సాగునీటి సంఘాల వారు ఈ కాలువలో వ్యర్ధాలను చెత్తాచెదాలను తొలగించి రైతులకు సక్రమంగా సాగునీరు అందేలా ప్రణాళికలు వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో పద్మజ మాట్లాడుతూ మన పెరవలి మండలం పరిధిలోని కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాలలో చెత్తాచెదారాలు ఈ కాలువలోకి వెయ్యకుండా పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. తదుపరి ఈ కాలువ పునర్జీవనానికి ఏ విధమైన శాశ్వత చర్యలు తీసుకోవాలో తగు ప్రణాళిక రూపొందించి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహకారంతో వాటిని అమలు చేసి స్థానిక రైతులకు సక్రమమైన సాగునీరు అందేలా చూడడమే కాకుండా ఈ కాలువ పునర్జీవనానికి కృషి చేస్తామని తాసిల్దార్ నిరంజన్, ఎంపీడీవో కేయుఆర్ పద్మజ లు స్థానిక రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పుల్లా ఆదిశేఖర్, వీఆర్వో రవికుమార్, ఉప్పలపాటి సత్తిరాజు, పడాల శ్రీనివాస్, తులా చినబాబు, జాష్టి ప్రకాశరావు, కొత్తూరు దత్తుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి

– ఐటీడీఏ పివో కట్టా సింహాచలం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వెలుగు అధికారులు, సిబ్బంది తోడ్పాటు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహచలం కోరారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం లో రంపచోడవరం, చింతూరు డివిజన్ లకు సంబంధించిన వెలుగు ఏపిడి, డిపియంలు, ఏపిఎంలు, సీసీలు, అకౌంటెంట్లు, ఎల్సి లతో మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధిపై ఐటీడీఏ పివో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ లు పరిధిలోని 11 మండలాల్లో మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా జీవన ఉపాధి కల్పించాలన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు మంజూరు చేయించాలన్నారు. అన్ని మహిళా సంఘాలు వారి ప్రగతి ఏ విధంగా ఉన్నది ఆయా మండలాలకు సంబంధించిన ఏపిఎంలు, సీసీలు పర్యవేక్షించాలన్నారు. గిరిజన మండలాల్లో వందన్ వికాస కేంద్రాలు అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులతో శ్రీనిధి లోన్స్ కట్టించి వారి తోడ్పాటుకు కృషి చేయాలన్నారు. హెచ్ది జెండర్ ఈ విధంగా పనిచేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ ద్వారా రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. మహిళలు వంద శాతం అభివృద్ధి చెందే విధంగా సూచనలు, సలహాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించే విధంగా మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. రుణాలు తీసుకొని చెల్లించిన మహిళా సంఘాలకు బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరు చేయించాలన్నారు. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని, విధులు నుండి సస్పెన్షన్ చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి డేగలయ్య, డిపిఎంలు అపర్ణ, పరమేశ్వరరావు, ఏపీయంలు, సీసీలు, అకౌంటెంట్లు, ఎల్ సి లు పాల్గొన్నారు.

# ఆప్కో మెగా సేల్స్ ఎగ్జిబిషన్ చేనేత వస్త్రాలపై 30% నుంచి 67% వరకు ప్రత్యేక తగ్గింపు



-భారతీయ సంప్రదాయ, సాంస్కృతిక సనాతన చేనేత వస్త్రాలను ధరించండి, ఆరోగ్యంగా ఉండండి

-ఆషాఢ డిస్కౌంట్ సేల్ కౌంటర్‌ను ప్రారంభం

-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :**ఆషాడం,శ్రావణమాసం సందర్భంగా ఆప్కో మెగా సేల్స్ ఎగ్జిబిషన్‌ను లాలాచెరువు ఆప్కో విక్రయ కేంద్రంలో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ వస్త్రాలలో ఒకటైన చేనేత వస్త్రాలను తయారు చేయడం ద్వారా అనేకమంది చేనేత కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించి చేనేత వారి అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. చేనేత వస్త్రాలు అయినా చీరలు, టవల్స్,దుప్పట్లు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేసి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. చేనేత వస్త్రాలు ఎంతో మృదువుగా ఉంటాయని శరీరానికి హాయిని కలిగించడమే కాక ఆరోగ్యంగా ఉండుటకు దోహదపడుతుందని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. చేనేత వస్త్రాల ప్రత్యేక ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రారంభించిన అనంతరంచేనేత వస్త్రాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ నందు రాజమండ్రి, బందరు, వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు, షర్టింగ్, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు లభిస్తాయని వీటన్నిటిపై 30 % నుంచి 67% వరకు ప్రత్యేక తగ్గింపు ఎంపిక చేసిన వస్త్రాలు పై ఇవ్వటం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత వస్త్ర పరిశ్రమలు ప్రోత్సాహానికి దోహద పడాలని విజ్ఞప్తి చేశారు.తద్వారా చేనేత కార్మికులను ఆదరించగలమని కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు.వస్త్ర ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసి నదిగా ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. భారత ప్రభుత్వం చేపట్టిన చేనేత బ్రాండింగ్ కోసం ప్రామాణికతను నిర్ధారించుకోని, ఉత్పత్తి నిజంగా చేతితో నేసినదేనా ఇతర ప్రమాణాలకు అనుగుణంగా ఉందా అని ప్రభుత్వం ధృవీకరించిన తరువాతే మార్కెట్లోకి విక్రయాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.చేనేత బ్రాండ్ సాధారణంగా ఉత్పత్తిపై లేబుల్ లేదా ట్యాగ్‌గా జత చేయబడు తుందన్నారు. భారత దేశ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చీరలు, కుర్తాలు, శాలువాలు, లుంగీలు, ఫ్యాషన్ ఉపకరణాలు మొదలైన అనేక సాంప్రదాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఆప్కో మండల వాణిజ్య అధికారి బి. హరి ప్రసాద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం



-యువతను నైపుణ్యవంతులుగా అధ్యాపకులే తీర్చిదిద్దాలి

-డాక్టర్ బిఈవిఎల్.నాయుడు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కృత్రిమ మేధ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ చదువుతున్న తృతీయ సంవత్సరం విద్యార్థులు జి ప్రవీణ్, శామ్యూల్ రాజు, డిడి నవదీప్, పవన్ రాకేష్ లు రోబో హ్యాండ్, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎం స్ఫూర్తి, యు సాయి శ్రావణి స్పార్కీబాట్ తయారు చేసి వాటి ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ కృత్రిమ మేధా మరియు డేటా సైన్స్ విభాగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, నైపుణ్యవంతులేని యువతను తయారు చేసే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని అన్నారు. సైన్స్ మరియు టెక్నాలజీ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విభాగాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు, ఏఐ డీన్ సిద్ధార్థ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నెట్ మరియు గరుడ యాప్ వినియోగంపై బిఎల్ఓలకు శిక్షణ



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో పెద్దాపురంనియోజకవర్గ పరిధిలోని బిఎల్ఓలకు మంగళవారం ఆర్డీఓ కె.శ్రీరమణి ఆధ్వర్యంలో 2వ రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ ఓటర్ల లిస్టు సంస్కరణపై బిఎల్ఓల బాధ్యతలు, ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ, మరియు వలస ఓటర్ల సమాచారం, అప్‌డేట్ విధానాలపై బిఎల్ఓలు అవగాహన కలిగి ఉండాలని,ఆయన సూచించారు.ఆర్డీఓ కె.శ్రీరమణి తెలుపుతూ నియోజకవర్గ పరిధిలోని 51 నుండి 100 పోలింగ్ కేంద్రాలలో పనిచేస్తున్నబూత్‌స్థాయి అధికారులకు ఓటర్ల లిస్టుసంస్కరణలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించి నట్లు ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, డిప్యూటి తహశీల్దార్ టి.కాంతారావు, నియోజకవర్గంలోని బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల్లో గుట్కా, పొగాకు ప్రొడక్ట్స్ విక్రయించినట్లు అయితే కఠిన చర్యలు -ఎస్సై చిన్నబాబు

**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** పాఠశాలకు సమీపంలో ఉన్న దుకాణాలలో గుట్కా, ఖైనీ, వంటి పొగాకు ఉత్పత్తులు కు చెందిన వాటిని విక్రయించినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని జడ్డంగి ఎస్ఐ చిన్న బాబు హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ కాంపస్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం జడ్డంగి జిల్లా పరిషత్ పాఠశాలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న కిరాణా దుకాణాలను తనిఖీ చెయ్యడం జరిగింది. కొట్టు చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని దుకాణదారులను ఎస్ఐ చిన్న బాబుహెచ్చరించడం జరిగింది. గుట్కా, ఖైనీ, గంజాయి, సారాయి బంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

# పెండింగ్ కేసులు పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలు




-అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కోర్టులో పెండింగ్ కేసులు పరిష్కరించేందుకు ఇరుపక్షాల వారి కక్ష్య దారులకు మధ్యవర్తిత్వం ఎంతో మేలని తద్వారా కేసులు పరిష్కారం అవుతాయని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి అన్నారు. మంగళవారం కోర్టు భవనం నుండి స్థానిక చర్చి సెంటర్ వరకు మధ్యవర్తితంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఇరు పార్టీలు రాజీద్వారా కేసులు పరిష్కరించుకోవడం ఇరు వర్గాలకు మేలుకు జరగడంతో పాటు, సమయం, ఖర్చు ఆదావుతుందన్నారు. మధ్యవర్తిత్వంపై కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. ఇరుపార్టీల యొక్క పరస్పర సహకారంతో మధ్యవర్తిత్వం చేసే అధికారి ద్వారా తక్కువ సమయంలో కేసులు పరిష్కారం అవుతాయన్నారు. ఖర్చు తక్కువ, సమయం ఆదా, సామరస్య పరిష్కారం, గోప్యత తో కూడిన అనుకూలమైన మధ్యవర్తిత్వ ప్రక్రియ ద్వారా దశాబ్ద కాలాలనాటి పెండింగ్ కేసులు పరిష్కరించుకునేం దుకు ఇదో చక్కటి మార్గమని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కోర్టులో ఉన్న పెండింగ్ కేసులు పరిష్కరించేందుకు మధ్యవర్తితత్వం ఇరు పార్టీలకు ఎంతో మేలు చేకూరుతుందని సీనియర్ సివిల్ జడ్జి యం. బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. విజయరామేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, జిల్లా కోర్టు ఏపిపి బత్తిన లక్ష్మణ దొర, మాజీ ఏపిపి ఏకే వై రెడ్డి, ఎస్ఎం అలీ, కే భాస్కర్, ముమ్మిడి శ్రీను, కొంజర్ల అప్పారావు, ఎం. సత్యవేణి, పారా లీగల్‌వాలంటీర్లు కొత్త రాంబాబు, టి.కామేశ్వర రావు, ఏ.సుధారాణి తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి



**జగ్గంపేట,మేజర్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగ్గంపేట నియోజకవర్గం రావడం జరిగింది అని మున్సిపల్ శాఖ మంత్రి అన్నారు. గత ప్రభుత్వం చేసిన, అవకతవకలతో ఆర్థిక శాఖ మొత్తం అతలాకుతలం అయిందన్నారు.ఆర్థిక శాఖ వ్యవస్థ మొత్తం అతలాకుతలం చేసి, గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి వెళ్ళిపోయింది అన్నారు.ఈరోజు ప్రజలు కట్టే టాక్సు అన్ని గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి సరిపోతుంది అన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి గారికి ఉన్న అపారమైన అనుభవంతో ఈరోజు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారని అన్నారు. ఎలక్షన్ ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ఉన్న ఒక్కొక్కటి తూచాతప్పకుండా అమలు చేసుకుంటూ వస్తున్నామన్నా రు. ప్రజలకు మాట ఇచ్చాము, మాట తప్పకూడదని ప్రభుత్వం రాగానే 3000 రూపాయల పెన్షన్ను 4000 రూపాయలు చేయడం మొదటి నెలలోనే పతి పెన్షన్ దారుడు కి ?7,000 ఇచ్చాము వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ చేయడం జరిగింది. కిడ్నీ పేషెంట్లకు పదివేల రూపాయలు పెన్షన్ చేశామన్నారు. బెడ్రిడ్ పేషెంట్లకు 15వేల రూపాయలు చేశామన్నారు. అదేవిధంగా మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పిన ప్రకారం 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్ల రూపాయలు బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రేపు ఆగస్టు 15వ తేదీ నుండి రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ జిల్లాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందన్నారు.

# జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ధర్నా





**కాకినాడ, మేజర్ న్యూస్ :** అఖిల భారత రాష్ట్రప్రభుత్వ పెన్షనర్ల సమాఖ్య పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల జిల్లా కేంద్ర కలెక్టరేట్‌ల వద్ద జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు యం.వి.వీరభద్రస్వామి, జనరల్ సెక్రటరీ ఎస్.ఎం. రామారావు ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. జిల్లా పెన్షనర్ల సంఘం సలహాదారు ఆచంట రామారాయుడు. రాష్ట్ర సెక్రటరీ జగదీశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ వాలిడేషన్ అమెండ్‌మెంట్ బిల్లు రద్దు చేయాలి, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ 'పే' కమీషన్ వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలని, డి.ఆర్. బకాయిలు చెల్లించాలని, కాంప్రహెన్సివ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేయాలని, రైల్వే, విమాన రాయితీలు పునరుద్ధరించాలని, కేంద్ర, రాష్ట్ర పెన్షనర్ల కమ్యుటేషన్ రికవరీ కాలం 11 సం.లకు తగ్గించాలని సభ్యులచే నినదింపచేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా, సంఘీభావం తెలుపుతూ ఎపిటిఆర్‌ఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర జెఎసి కోఛైర్మన్ పాము శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి శశికుమార్, ఎపిఎన్‌జిజివో సంఘ నాయకులు పసుపులేటి శ్రీనివాస్, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడు మూర్తిబాబు, ట్రెజరీ రిటైర్డ్ సంఘ జిల్లా అధ్యక్షుడు కాదా వెంకటరమణ, కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు, ఎడ్యుకేషన్ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు మొండి రవికుమార్, రిటైర్డ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ సెక్రటరీ బి.టి.వి.వి.పేర్రాజు, సెక్రటరీ శివకుమార్, పాల్ చంద్రరావు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఎ.సత్తిరాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటిఎఫ్ కె.నగేష్, ఎస్‌టియు ఎం.శ్రీనివాస్, పిఆర్‌టియు సిహెచ్.ప్రదీప్ కుమార్, జెఎసి జిల్లా మాజీ ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం ధర్నాను ఉద్దేశించి ప్రసంగించి, ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ నాయకులు జి.అప్పారావు, ఎం.నారాయణరావు, ఎ.అరుణ రేఖ, ఎస్.ఎం.రామారావు, పిల్లి నాగరాజు, ఎ.భారతీదేవి, రాజనాల కమలాదేవి, నల్లా ఉషారాణి, ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. తదనంతరం జిల్లా కార్యవర్గం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో ఆర్&బి ఉన్నతాధికారులు ప్రత్యేక పూజలు

**– స్వాగతం పలికిన దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్**







**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాఢ మాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఆర్&బి ఎస్.ఇ. కంతు కుటుంబ సమేతంగా మరియు ఆర్ & బి ఇఇ కె.ఎస్.రాఘవరావులు కుటుంబ సమేతంగా శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, శాలువాలు వేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. దీనిలో భాగంగా కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారిని, అలాగే తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామివారిని వీరు దర్శించుకోవడం జరిగింది. వీరికి ఆయా దేవస్థానాల కార్యనిర్వాహణాధికారుల ఆధ్వర్యంలో స్వాగతం పలికి అమ్మవార్ల, స్వామి వార్ల దర్శనం కల్పించి, వేదాశీర్వచనాలు అందజేశారు. వీరి వెంట ఆర్ & బి టిఓ టి.దొర బాబు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి. శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ, వరహాలు, లోవ, శివ, పెద్దింటి నారాయణాచార్యులు, కృష్ణ, సత్తిబాబు, ఉన్నారు.

# శాకంబరీ అవతారంలో 'శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు'

**– అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా అమ్మవారిని మంగళవారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి పర్యవేక్షణలో వేదపండితులు, ఆసాదులు, భక్తులు ఆధ్వర్యంలో శ్రీ శాకంబరీ అమ్మవారిగా అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు





**– అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బండారు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు దర్శనానికి ప్రతీ శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం అధిక సంఖ్యలో 70 వేలకు పైగా భక్తులు తరలి వచ్చిన నేపథ్యంలో మంగళవారం ఆర్డిఓ పీ.శ్రీకర్, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ వెంకట రామన్, డిఈ ఉదయ్ కుమార్, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు తదితరులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా పార్కింగ్ స్థలాలు రోడ్లు పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో క్యూలైన్ల పెంపు, భక్తులకు అవసరమైన తాగునీరు తదితర సౌకర్యాలు ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుపై వైద్యాధికారులకు, భద్రత తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. వచ్చిన ప్రతీ భక్తుడు స్వామివారిని కనులారా దర్శించి వెళ్లాలన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు.

## బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీలో విజేతలుగా నిలిచిన ఆదిత్య డిగ్రీ విద్యార్థులు

**– బి.క్రాంతి కిరణ్, కె.రాజేష్‌లను అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బి బి ఏ డిజిటల్ మార్కెటింగ్ చదువుతున్న విద్యార్థులు బి క్రాంతి కిరణ్, కె రాజేష్ ఈనెల 13న రాజమండ్రి ఎస్ కే వి టి డిగ్రీ కళాశాలలో జరిగిన పవన్ కుమార్ స్మారక చిహ్నం, యునైటెడ్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025 అండర్ 18 బాలుర విభాగంలో ఆదిత్య డిగ్రీ విద్యార్థులు ఛాంపియన్స్‌గా నిలిచిన గ్రూపులో ఆడి చక్కని ప్రదర్శనని ఇచ్చారు. ఈ సందర్భంగా విజేతలను ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలలో చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా బి క్రాంతి కిరణ్, కె రాజేష్ లను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దిన్,తదితర అధ్యాపకులు అభినందించారు.

## కాజ్‌వేను పరిశీలించిన ఆర్&బిఎస్ఇ 'కంతు'



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మం డలం, కాండ్రకోట గ్రామంలో, కాండ్రకోట, కట్టమూరు గ్రామాల పరిధిలో ఉన్న కాజ్‌వే నిర్మాణ పనులు మంగళవారం ఎస్ఇ కంతు, పెద్దాపురం ఆర్ &బి ఇఇ కె.ఎస్.రాఘవరావుతో కలసి పరిశీలించి, నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది. వారి వెంట ఆర్ &బి అధికారులు టిఓ టి.దొరబాబు, తదితరులు ఉన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం




**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలోని నువ్వులగుంట వీధి, పరదేశమ్మ కాలనీ, గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలపాల సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ అండతో ప్రతీరోజు, ప్రతీ గంట, ప్రతీ ఇల్లు, దోచుకునే విధంగా ఆదాని ఏర్పాటు చేసుకున్నారని, స్మార్ట్ మీటర్ల పేరుతో మన నట్టింట్లో నాట్యం ఆడనున్నారని మన అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు మార్చడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దారపురెడ్డి కృష్ణ,నెక్కల నరసింహమూర్తి, గరగపాటి పెంటయ్య, కూనిరెడ్డి అప్పన్న, డి.సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పరుగు పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నేపాల్‌లోని రంగశాల స్టేడియంలో ఈనెల 11 నుంచి 15 వరకు జరిగిన ఇండో- నేపాల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2025 3 కి.మీ. విభాగం పరుగు పోటీల్లో రామచంద్రపురం విద్యార్థి మేడిశెట్టి జస్వంత్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు హర్షం వ్యక్తం చేశారు. నేపాల్ లో ఉన్న జస్వంత్‌కు ఫోన్ చేసి మంత్రి సుభాష్ ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో మెడల్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. ఆర్థిక ఇబ్బందులతో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జస్వంత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇటీవల మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం, ఇతర పోషకాహార వస్తువులు అందించిన సంగతి తెలిసిందే. రామచంద్ర పురంకు చెందిన జస్వంత్ ఇటీవల జరిగిన12 వ ఓపెన్ నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పరుగు పోటీల్లో 3000 మీటర్ల విభాగంలో కూడా గోల్డ్ మెడల్ సాధించి ఖ్యాతి గడించాడు. ప్రస్తుతం అంతర్జాతీయ పోటీల్లో కూడా బంగారు పతకం సాధించి రామచంద్రపురంకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చాడని అన్నారు. ఈ సందర్భంగా జస్వంత్‌ను ప్రోత్సహిస్తూ మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు చరవాణి ద్వారా జస్వంత్‌కు అభినందనలు తెలియజేసి ప్రశంసలు కురిపించారు. అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రామచంద్రపురంకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం పట్ల అందరికీ గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా జస్వంత్‌కు మంచి శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయికి తీసుకొచ్చిన కోచ్ కె.నాగార్జునను, జస్వంత్ కుటుంబ సభ్యులను మంత్రి సుభాష్‌తో పాటు పలువురు అభినందించారు.

# నిర్వాసితుల భూ సమస్య పరిష్కారానికి చర్యలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : దేవీపట్నం మండలంలో పోలవరం నిర్వాసితులకు చెందిన భూ సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ హామీ ఇచ్చారని దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి తదితరులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో సర్వం కోల్పోయి మైదాన ప్రాంతాల్లో అద్దెలకు ఇళ్లల్లో నివసిస్తున్న దేవీపట్నం గ్రామానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని పోలవరం అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ తెలిపారన్నారు. మంగళ వారం దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, గేదెల పెద్ద సుబ్బారావు, లంక హరిశ్చంద్రుడు కొంతమంది నిర్వాసితులు ఆధ్వర్యంలో ధవళేశ్వరం భూసేకరణ కార్యాలయానికి వెళ్లి ఆయన్ని కలిసారు. ఈ సందర్భంగా దేవీపట్నం మండలంలో 44 గ్రామాల నిర్వాసితుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, అలాగే దేవీపట్నం గ్రామాన్ని ఖాళీ చేసి 4 సంవత్సరాలు అయిందని, తమకు అద్దెలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన్ని నిర్వాసితులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



దేవీపట్నంలో 9 ఎకరాల పొలం కోర్టు పరిధిలో ఉందని, భూమిపై రైతు స్టే తీసుకొచ్చారని, రెండు నెలల వ్యవధిలో స్టేని ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టామని ఆయన తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం నిర్వాసితులు లంక పోసిరావు, సిద్ద నారాయణస్వామి, తిరుమలశెట్టి శారదమ్మ, నారాయణ స్వామి, ఈశ్వరమ్మ, కర్రెడ్డి రామకృష్ణ, ప్రకాష్, మడకం రాజేష్, కుంజం ప్రవీణ్ కుమార్, మడకం బాబురావు పాల్గొన్నారు.

# జగన్ మళ్ళీ సీఎం కావాలంటూ
# వైసిపి మహిళా నేతల ఆధ్వర్యంలో అమ్మవారికి సారె



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగనే సీఎం కావాలని వైసిపి మహిళ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గ అమ్మవారికి సారె అందించి పూజలు నిర్వహించినట్లు వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే పేద ప్రజలు ఒక ఏడాది వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలన్నింటినీ కోల్పోయారని రాష్ట్రాన్ని రాష్ట్ర ఖజానాను తాకట్టుపెట్టి అప్పుల ఆంధ్రగా మార్చేసారని పాలన చేతకాక ప్రతిపక్ష నేతలపై ప్రత్యక్ష దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దానికి ఉదాహరణగా ఇటీవల కృష్ణాజిల్లాలో జడ్పీ చైర్మన్ ఉప్పల హారికపై జరిగిన దాడి నిదర్శనం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలో ఉన్న మహిళలే మహిళలుగా కనిపిస్తున్నారని వారికి రక్షణ కల్పించేందుకే ప్రభుత్వం పని చేస్తుందని మిగతా పార్టీల్లో ఉన్న మహిళలను నివేదించేందుకు ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగిస్తుందని ఆమె విమర్శించారు.రాష్ట్రంలో పేదలకు మహిళలకు యువతకు బాల బాలికలకు రక్షణ కరువైందని ఈ కీచక పాలన పోవాలంటే మళ్ళీ జగనన్న అధికారంలోనికి రావాలని ఆమె అన్నారు.

ఈ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించి పెత్తందారులకు పట్టం కట్టే ప్రభుత్వమని అన్నారు. అందుకే పేదలకు మహిళలకు రక్షణ కల్పించాలని విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి రాష్ట్రంలోని వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కళ్యాణి, వివిధ జిల్లాల నుండి వచ్చిన మహిళ ప్రజా ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఆర్పీఓ సంస్థచే
## బియేస్సి నర్సింగ్ ఉచిత జర్మన్ లాంగ్వేజ్



కాకినాడ, మేజర్ న్యూస్ : గ్లోబల్ ఆర్పీఓ సంస్థచే బియేస్సి నర్సింగ్ ఉచిత జర్మన్ కోర్స్ నేర్పుతున్నట్లు ఆ సంస్థ మేనేజర్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. నర్సింగ్ చేసిన విద్యార్థుల కోసం ఉచితంగా జర్మన్ లాంగ్వేజ్ మీద 6 నెలలు పాటు ట్రైనింగ్ ఇచ్చి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ట్రైనింగ్ పూర్తిగా ఉచితం. ఫ్రీగా మెటీరియల్ కూడా ఇస్తారు. కేవలం 100 మందికి మాత్రమే ప్రమోషన్‌లో భాగంగా ఈ ఆఫర్ అయిందిస్తున్నాము అని మేనేజర్ శ్రీనివాస్ తెలియజేశారు. జర్మనీలో వీరికి 2.5 లక్షల నుండి 4 లక్షల వరకు జీతం ఉంటుంది అని తెలిపారు. వీసా, ట్రావెల్ మరియు డాక్యుమెంటేషన్ చార్జీలు కూడా ఫ్రీ అని తెలిపారు. ఫోన్ : +91 99084 77795 నెంబర్‌కి సంప్రదించగలరు.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం
## సందర్భంగా అవేర్‌నెస్ ప్రోగ్రాం


**- జులై 15వ తేదీ నుండి జులై 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్, అవేర్‌నెస్ క్యాంపెనింగ్ ర్యాలీ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జులై 30వ తేదీన సందర్భంగా జులై 15వ తేదీ నుండి జులై 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్, అవేర్నెస్ క్యాంపెనింగ్ ర్యాలీ మరియు బ్యానర్స్, పోస్టర్స్ ఆడియో అండ్ వీడియో ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమం చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ కోఆర్డినేటర్ డి.కుమారి ఆధ్వర్యంలో ఆర్పిఎఫ్ మరియు సిడబ్ల్యుసి, జిఆర్‌పి, మహిళా మరియు శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ, బాలల పరిరక్షణ విభాగం, మరియు లైన్ డిపార్ట్మెంట్స్ వారి సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. మంగళవారం సామర్లకోట రైల్వే స్టేషన్ మరియు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్పిఎఫ్ వరప్రసాద్ మరియు సిడబ్ల్యుసి మెంబర్ జె.సంతోషి, క్రాఫ్ కోఆర్డినేటర్ బి.కుమారి, సిఎస్‌డబ్ల్యు లక్ష్మి, త్రిమూర్తులు, చంద్రిక సమక్షంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది.

## జంక్షన్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం

**- జిల్లా మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఈదరపల్లి వంతెన ఎగువన దిగువన ఉన్న జంక్షన్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు మున్సిపల్ ఆర్ అండ్ బి రెవెన్యూ ఏపీ ఈడీసీఎల్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి ఇటీవల ఆధునికరించిన ఈదరపల్లి వంతెన ఎగువ దిగువ జంక్షన్‌లను అమ్ముడ మున్సిపల్ శాఖల సమన్వయంతో సుందరీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఎగువ దిగువ జంక్షన్లో అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పాటుపడాలని సూచించారు. మ్యాప్ ఆధారంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డిఓ కే.మాధవి, ఏపీఈడీసీఎల్ ఎస్సీ రాజకుమారి, ఆర్ అండ్ బి ఎస్సీ రాము తదితరులు పాల్గొన్నారు.

# దిండి ఆత్రేయపురం అంతర్వేది బీచ్‌లకు అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ ఫెసిలిటీ





## - కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం, మేజర్ న్యూస్** : దిండి ఆత్రేయపురం అంత ర్వేది బీచ్ అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ ఫెసిలిటీ సౌకర్యాలను మెరుగుప రిచేందుకు ఆరు పాయింట్లు గుర్తించి టెండర్లు పిలవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పర్యాటక రంగ అభివృద్ధి అధికారులు ఆరుబోటింగ్‌పాయింట్లకు సంబంధిం చిన ఏజెన్సీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమా వేశం నిర్వహించి ఇటీవల రూపొందించి సమర్పించిన సమగ్ర ప్రతిపాదనలపై సమీక్షించారు. వశిష్ట గోదావరి నది బంగాళాఖాతంలో కలిసే ప్రత్యేకమైన నదీముఖ ద్వారం వద్ద బోటింగ్ స్పోర్ట్స్ నిర్వ హించడం ద్వారా పర్యాటకపరంగా ఆదాయాన్ని గణనీయంగా ఆర్జించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర తెలిపారు.అంతర్వేది ఏటా వేలాదిమంది యాత్రికులను ఆకర్షిస్తుందని అయితే,పర్యాటక మౌలిక సదుపాయాలు ఇంతవరకు అభివృద్ధి చెందలేదన్నారు. గౌతమి గోదావరి, వశిష్ట గోదావరి నదుల శాఖలు కాటన్ బ్యారేజీ వద్ద ఉద్భవించి కోనసీమ జిల్లా గుండా ప్రవహించి చివరకు బంగాళాఖాతం సముద్రంలోనికి ప్రవేశిస్తున్నాయన్నారు. కాటన్ బ్యారేజీ భాగంలోని బొబ్బర్లంక హెడ్ లాక్‌ల నుండి ప్రారంభమై ప్రధాన కాలువ బొబ్బర్లంక నుండి ఆత్రేయపురం మండలంలోని లొల్ల వరకు దాదాపు 13కి.మీ పొడవునా ప్రవహిస్తుందన్నారు. లొల్లా విలేజ్ వద్ద మూల విభజన ఒక అద్భుతమైన పురాతన నిర్మాణాన్ని సూచిస్తుందన్నారు. గొప్ప దృశ్యాలతో కూడిన అద్భుతమైన ప్రదేశం లొల్ల లాకులకు అత్యంత సమీ పంలో ఉన్న ప్రతిష్టాత్మకమైన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శించి ప్రకృతిని ఆస్వాదిస్తారన్నారు. లొల్ల లాకులు చిన్న ద్వీపాలు, కాలువలు, లాకులు, కొబ్బరి చెట్లు మొదలైనవి కలిగి ఉంటాయనీ, సుదూర ప్రాంతాలనుండి కస్టమర్లను ఆకర్షించడానికి సహాయపడుతుందనీ, స్థానిక ఆధ్యాత్మిక భావన పర్యాటకులకు కొత్త అనుభూతిని ఇస్తుందనీ, స్పీడ్ బోట్లు, ఫుడ్ కోర్టులు, బోటింగ్ స్పోర్ట్స్ అనువుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రాజెక్ట్ మొత్తంగా పరిశ్రమ యొక్క పరిధి, సాధ్యతను మరియు ప్రధానంగా ఆర్థిక, సాంకేతి క మరియు మార్కెట్ విలువలను భూ సేకరణ అంచనాలను గుర్తించేందుకు ఈనెల 18వ తేదీన క్షేత్రస్థాయిలో పర్యటించి సామాజిక-ఆర్థిక ప్రభా వాన్ని క్షుణ్ణంగా విచారించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులు మరింత ఎక్కువ మందికి పరోక్షంగా ప్రత్యక్షంగా ఉపాధిని సృష్టించగలవన్నారు. సేవల డిమాండ్‌ను తీర్చుతూ తద్వారా పరిశ్రమకు సేవ మద్దతును అందించే ఉత్పత్తి, సేవలను పెంచడానికి ఇతర వ్యాపార సంస్థలకు సహాయపడుతుంద న్నారు. తద్వారా మరింత ఉపాధి జీవనోపాధి ఉత్పత్తి సర్వీసెస్ సుందరమైన కోనసీమ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ సౌకర్యాన్ని త్వరితగతిన ఏర్పాటుకు అంతర్వేది బోటింగ్ సర్వీసెస్ దోహద పడుతుందన్నారు. పర్యా వరణ పర్యాటకాన్ని ప్రోత్సహించే, పవిత్రమైన అంతర్వేది ఆలయానికి సాంస్కృతిక ప్రయాణానికి మద్దతు ఇచ్చి, స్థానిక జనాభాకు ఉపాధిని కల్పించే అధిక-నాణ్యత పర్యాటక ఆకర్షణను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యమన్నారు. పర్యాటకం కోసం50సీట్ల ప్యాసింజర్ బోట్ సర్వీస్ వంటి వివిధ రకాల రైడ్‌లు ఉన్నాయన్నారు. ఈ రైడ్‌లు దిండి వద్ద ఎపిటిడిసి ఆమోదించిన జెట్టీని ఉపయోగించి ప్రారంభించబ డతాయన్నారు.ఇది కార్యాచరణ సామర్థ్యం మరియు భద్రతను నిర్ధారిస్తుందనీ, ఈ ప్రాజెక్ట్ లోతట్టు జలమార్గాల భద్రతా నిబంధనలను పూర్తిగా పాటించేలా మెరైన్ జలవనరులు మత్స్య శాఖల ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. టికెట్ కౌంటర్లు, వేచి ఉండే ప్రాంతాలు, పార్కింగ్, విశ్రాంతి గదులు ఆహార దుకాణాలు వంటి సౌక ర్యాలను స్థానికంగా అభివృద్ధి చేసేందుకు భూసేకరణ చేపడతామ న్నారు. ఈ బోటింగ్ ప్రాజెక్ట్ ఒక మంచి పర్యావరణ పర్యాటక వెంచర్‌గా అవత రించే స్థితికి చేరనుంద న్నారు. దిండిలో వృత్తిపరంగా నిర్వహించబడే బోటింగ్ వాటర్ స్పోర్ట్స్ హబ్‌ను స్థాపించడానికి మూడు ఏజెన్సీలు ఆరు పాయింట్లలో అభివృద్ధికి సిద్ధమయ్యాయన్నారు. పర్యాటక అనుభవాలలో అత్యున్నత భద్రత నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించి, స్థానిక సాంస్కృతిక పర్యాటకాన్ని స్థిరంగా ప్రోత్సహించడం. సజావుగా కార్యకలాపాలు, పర్యాటక నిబంధ నలకు అనుగుణంగా కేంద్రీకృత టికెటింగ్ మరియు నిర్వ హణ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం, రైడ్ రకం స్పీడ్ బోట్ జెట్ స్కీ రైడ్ 50- సీట్ల బోటింగ్ ఏర్పాటు చేయడం చేయడం జరుగుతుందన్నారు. స్థానిక యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని సృష్టిస్తుందన్నారు. కోనసీమ ప్రాంత పర్యా టక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. సురక్షితమైన ఆనందించదగిన జల రవాణాను సులభతరం చేస్తుందన్నారు.అంతర్వేది ఆలయానికి ఆధునిక నీటి ఆధారిత వినోదాన్ని సాంస్కృతిక పర్యాటకంతో కలపడం ద్వారా, ఈ ప్రాజెక్ట్ యాత్రికులు, కుటుంబాలు సాహస ప్రియులతో సహా విభిన్న పర్యాటక ప్రేక్షకు లకు ప్రత్యేకమైన అనుభ వాలను అందిస్తుందన్నారు. అనుబంధ సేవా ప్రదాతలకు మద్దతు ఇస్తుందన్నారు. కోనసీమ ప్రాంతం యొక్క పర్యాటక ప్రొఫైల్‌ను గణనీయంగా పెరుగుతుందన్నారు. వశిష్ట గోదావరి నది సంగమం వద్ద ఉన్న అంతర్వేది బీచ్ వద్ద సమగ్ర సాహస జలక్రీడా సౌకర్యాన్ని అభివృద్ధి అభివృ ద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. గోదావరి-కోనసీమ టూరిజం సర్క్యూట్‌లో ఆర్థిక ప్రోత్సా హాన్ని సృష్టిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, పర్యాటక శాఖ ఆర్డి పవన్ కుమార్, బోటింగ్ అధికారి గంగ బాబు, జిల్లా పర్యాటక అధికారి అన్వర్, ఏజెన్సీలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 17న జరగనున్న బిసి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఈ నెల 17న రావులపాలెంలో జరగబోయే బీసీ ఆత్మీయ సమావేశానికి బీసీలంతా ఐక్యంగా తరలిరావాలని రాష్ట్ర బీసీ కోఆర్డినేటర్ మట్టా వీరబాబు గౌడ్ పిలుపునిచ్చారు. బీసీలంతా ఐక్యతతో ముందుకు సాగాలని పార్టీలకతీతంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ పాల్గొంటారని, ఈ సమావేశాన్ని బీసీలంతా తరలి వచ్చి సమావేశం విజయవంతం చేయాలని ఆత్రేయపురం మండలంలోని 17 గ్రామాల బీసీ సోదరులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీలంతా ఒక తాటిపైకి వచ్చి మన హక్కుల పోరాటానికి సాధించుకునేందుకు రాజకీయాలకు అతీతంగా మనం అందరం ఈ ఆత్మీయ సమావేశంలో చర్చించుకున్నందుకు బీసీలంతా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అలాగే బీసీలకు రాజ్యాధికారం దిశగా స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ సతీష్, వంక వీరభద్రరావు, చిటికెన సత్యనారాయణ, అత్తిలి రామాంజనేయులు, గుడాల నాగేంద్ర, బుడంపర్తి ప్రసాద్, వేముల శ్రీనివాస్, మేడపాటి దుర్గారావు, నరమామిడి సత్యనారాయణ, కోవెల రామకృష్ణ, వేముల ప్రసాద్, మట్ట నాగేశ్వరరావు, బుడ్డిగా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణకు శాశ్వత పరిష్కారం

### - రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా

### - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ పార్లమెంటు పరిధి, పిఠాపురం నియోజకవర్గంలో ఉప్పాడ తీర ప్రాంతం కోత నివారణకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుందని, రూ.323 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రతిపాదికన రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసినట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సముద్ర అలల కారణంగా ఉప్పాడ తీర ప్రాంతం క్రమేపి క్షీణించిపోతుందన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రతి యేటా సగటున 1.23 మీటర్లు మేర కోతకు గురవుతుందగా, ఒక్క 2017-18 ఏడాదిలోనే 26.3 మీటర్లు కోతకు గురైందన్నారు. దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమం, అమీనాబాద్, సుబ్బంపేట, కొమరగిరి తదితర మత్స్యకార గ్రామాల ప్రజల జీవనోపాధిపై తీవ్రంగా ప్రభావం చూపుతుందన్నారు. దీంతోపాటు కోత కారణంగా రోడ్లు ధ్వంసమై రాకపోకలు స్తంభించిపోతున్నాయని తెలిపారు. తీర ప్రాంత కోత నివారణకు శాశ్వత పరిష్కారం కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కేంద్ర హెూంశాఖ ప్రతినిధులను కలిసి చర్చించడంతోపాటు ఈ ఏడాది మార్చి 17న నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీకి లేఖ రాయడం జరిగిందన్నారు. కోత వల్ల ఎదురవుతున్న నష్టాలను లేఖలో సుదీర్ఘంగా వివరించడంతోపాటు, రక్షణ గోడ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీకి అందజేసిన ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను తక్షణం ఆమోదించాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన కేంద్రం ప్రతిపాదనలను చెన్నైలోని నేషనల్ సెంటర్ ఫర్ పోస్టల్ రీసెర్చ్‌కు పంపించగా రూ.323 కోట్ల వ్యయంతో టెట్రాపాడ్‌ల ఆధారంగా శాశ్వత రక్షణ గోడ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. ఈ ప్రతిపాదనలు ఆమోదించేందుకు ఈనెల 30న ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం కానుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది



## -రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, మేజర్ న్యూస్** : జగ్గంపేటలో కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నేతృత్వంలో నిర్వహించిన సుపరిపాలన తొలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం అభివృద్ధిని వివరిస్తూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ డోర్ టు డోర్ తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారానే మెరుగైన పాలన సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని సీఎం చంద్రబాబు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని మంత్రి నారాయణపేర్కొన్నారు. జగ్గంపేట శెట్టిబలిజిపేటలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను, ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, ఉంగరాల రాము, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.